

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త


## జడ్పీలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాత వార్త** శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ, వైస్ చైర్మన్, ఇందుకూరుపేట జెడ్పిటిసిసభ్యులు జయలక్ష్మమ్మ, కోవూరు జెడ్పిటిసి సభ్యులు కవరగి శ్రీలత, కోట జెడ్పిటిసి సభ్యులు శ్రీ కోటయ్య, డిప్యూటీ సిఇఒ, కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి మానవహారము, ప్రతిజ్ఞ చేసారు.

## దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు

- శాశ్వతంగా సారె సమర్పణ చరిత్రలో నిలిచిపోతుంది
- జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు ఆశోక్‌రెడ్డి



**బుచ్చి మే 16 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి శ్రీశైలం నుండి, శ్రీకాళహస్తినుండి, విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధి నుండి శాశ్వతంగా సారె తీసుకొని వచ్చే విధంగా చేసినందుకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ,, తిరువాయి పాటి నందకు మార్, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మి. పాలూరు చాముండేశ్వరీ,కీలుకుప్ప శ్రీనివాసులు, సూ రాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి.గంగా ప్రసాద్ ఎక్స్ అఫీషియో సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇది జొన్నవాడ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని వారు కొనియాడారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేందుకు కూడా వారు ఇచ్చిన సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి

- ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, కమిషనర్ నందన్




**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాతవార్త** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి గ్రౌండ్ వద్ద ప్లాస్టిక్ నిషేధం పై నిర్వహించిన అవగాహన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ నందన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించారు. వి.ఆర్.సి గ్రౌండ్ నుంచి గాంధీ బొమ్మ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను అరికట్టాలి, పర్యావరణాన్ని కాపాడాలి వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్‌గా ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్‌ను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ థీమ్ లక్ష్యంగా చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు సంభవిస్తున్నాయని, భవిష్యత్తులో ఇది పెను ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ప్లాస్టిక్ ఒక కారణమవుతోందని తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ నివారణలో భాగస్వాములై, ఇరుగుపొరుగు వారికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలు, తయారీ సంస్థలపై నిరంతర దాడులు నిర్వహిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలను సీజ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణను ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి, పరిశుభ్రమైన పర్యావరణహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అందరికీ క్లాత్ సంచులను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, విఆర్‌సి వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయ సెక్షన్లలలో శుభ్రం పరిశుభ్రం

- దగ్గర ఉండి మరి సెక్షన్లు మొత్తం శుభ్రం చేయించిన డిఆర్ఓఎన్ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుభ్రం పరిశుభ్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ సెక్షన్లో ఎవరి సెక్షన్లు వాళ్లు శుభ్రపరచుకోవాలని ఎవరు ఫైల్లు వాళ్ళు భద్రపరచాలని డిఆర్ఓ ఎన్ విజయకుమార్ తెలపడంతో శనివారం కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది మొత్తం తమ తమ ఫైళ్లను భద్రపరచుకొని సెక్షన్లలో అనవసరమైన ఫైళ్లను పేపర్లను తీసేసి సెక్షన్ ప్రాంగణాలు మొత్తం శుభ్రంగా పెట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం డిఆర్ఓ విజయ్ కుమార్ సెక్షన్లు సందర్శించారు. ఎవరి సెక్షన్లు వాళ్ళు శుభ్రపరచడం చూసి సిబ్బందిని అభినందించారు. ఇలాగే ఆవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలియజేశారు.

**కుప్పల తిప్పలుగా ల్యాండ్ సెక్షన్లో ఫైల్స్** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ సెక్షన్లో కుప్పలు తిప్పలుగా ఫైల్లు దర్శనమిస్తున్నాయి. ల్యాండ్ సెక్షన్లో కుడివైపున ఉన్న, గదిలో చల్లా చిదురుగా ఫైల్లు దర్శనం ఇస్తున్నాయి. అవి అలా ఉండడంతో అక్కడే దుమ్ము దూళి పేర్చుకపోవడంతో అక్కడ కూర్చునే ఉద్యోగస్తులకు పెద్ద సమస్యగా మారింది. సెక్షన్ల సందర్శించిన డిఆర్ఓ విజయ్ కుమార్‌ను ఫైల్లు దర్శనం ఇచ్చాయి. ల్యాండ్ సెక్షన్ తాసిల్దార్ ఇక్కడ ఫైల్ మరి అధ్వానంగా తయారయ్యాయని ఇక్కడ కూర్చో లేకపోతున్నామని అనుమతిస్తే సెలవ దినాన అందరిని పిలుచుకొని శుభ్ర పరచుకుంటామని అక్కడ ఉద్యోగస్తులు వాపోయారు.



# కళ్యాణం ! కమనీయం !
# శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి కళ్యాణవైభోగం

### జొన్నవాడ కామాక్షితాయికి బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానం సారె సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**బుచ్చి మే 16 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు ! మంగళవాయిద్యాలు ! వేదమంత్రోచ్చరణ మధ్య జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

మొదట అమ్మవారికి ఉభయకర్తలు వల్లూరు రవీంద్ర కుమార్‌రెడ్డి– సంధ్యల (కామాక్షమ్మ) శ్రీశక్తి ఆగ్రో ఆయిల్స్(నెల్లూరు) అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు తీసుకొని వచ్చారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి స్వామి వారికి ఎదురుకోల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీమల్లికార్జునస్వామి పార్వతీదేవి ఒక పక్కన ఎదురుగా పెండ్లికుమార్తెగా కామాక్షిదేవి ఎదురురాగా దేవదాయశాఖవారు అబా ్బయి(శ్రీమల్లికార్జునస్వామి)ఉభయకర్తలు అమ్మాయి (కామాక్షితాయి) తరుపున రాగా ఇరువర్గాల వారు గంధం చల్లుకుంటు ఎదురుకోల కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తికరంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అమ్మవారిని కళ్యాణ వేదికపైన ఉంచి అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. మొదట పుణ్యాహవచనం,విఘ్నేశ్వర పూజ,కంకణ దారణ ,జిలకర్రబెల్లం తదితర కార్యక్రమాల అనంతరం మాంగల్యదారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.తదుపరి ముత్యాల తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీవార్ల కళ్యాణోత్సవ ప్రత్యక్ష వ్యాఖ్యాతగా పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గుంటూరు వారు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరుఅశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివ కృష్ణ,, తిరువాయి పాటి నందకుమార్, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మి. పాలూరు చాముండేశ్వరీ,కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి.గంగాప్రసాద్ ఎక్స్ అఫీషియో సభ్యులు పర్యవేక్షించారు. జొన్నవాడ పిహెచ్‌సి వారు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వేలాది మంది కళ్యాణాన్ని తిలకించేందుకు రాగాపోలీసులు ఎటువంటిఅవాంచనీయ సంఘటనలు జరగకుండా చాలా జాగ్రత్త వహించారు. సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ సంతోష్‌రెడ్డి గట్టు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలుజరగకుండాచూశారు. ముత్యాలు, తలంబ్రాల కోసం మహిళలు పోటి పడ్డారు. అనేక చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .దేవస్థానం కూడా భక్తులకు పెద్ద ఎత్తున బోజన వసతిని ఏర్పాటు చేశారు.





## ముఖ్యమంత్రి మాటే శిరోధార్యం

- హైబ్రిడ్ పద్దతిలో మహానాడు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
- మంగళగిరిలో హైబ్రీడ్ పద్దతిలో మహానాడు నిర్వహించబోతున్నాం
- ఎన్టీఆర్ భవన్ నుండి వర్చువల్‌గా మహానాడు
- రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం సీఎం నిర్ణయం
- ప్రధాని మోడీ సూచనల మేరకు దేశ వ్యాప్తంగా పొదుపు చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా 1845 క్లస్టర్ల ద్వారా మహానాడు నిర్వహించుకోబుతున్నాం
- మహానాడును తమ బాధ్యతగా భావించి కష్టపడ్డ నాయకులందరికి ధన్యవాదాలు
- రాబోవు రోజుల్లో సీఎంను కోవూరుకు తీసుకువస్తాం
- మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వస్తున్నారని, మన రాష్ట్రం నుంచే పొదుపు ఉద్యమం మొదలవ్వాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. వీపీఆర్ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ సంక్షోభం ఏర్పడుతుందనే ఆలోచన వస్తే ఆ సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని ప్రజలను కాపాడుకునే మొదటిగా స్పందించే వ్యక్తి ముఖ్యమంత్రినే అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అనేక విషయాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మాహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వర్చువల్‌గా చేయాలనే నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి యొక్క దార్శనికత తెలియజేస్తుందన్నారు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో మహానాడు నిర్వహించాలని పార్టీ నేత నిర్ణయించుకున్న తర్వాత పసుపు పండుగ చేసే అదృష్టం దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రస్తుతం హైబ్రిడ్ పద్దతిలో నిర్వహించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని టీడీపీ కుటుంబ సభ్యులైన తామంతా ఏకీభవిస్తున్నామన్నారు. నెల్లూరులో 3 రోజులు నిర్వహించతలపెట్టిన మహానాడు స్థానంలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 27,28 తేదీల్లో హైబ్రిడ్ పద్దతిలో నిర్వహించబోతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులందరూ అధిష్టానం సూచనల మేరకు ఆన్‌లైన్ విధానంలో మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత 15 రోజుల నుంచి నెల్లూరు జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ తమ బాధ్యతగా భావించి నిరంతరం కష్టపడి పనిచేశారని, ఇందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో కోవూరుకు ముఖ్యమంత్రిని తప్పక తీసుకువస్తానన్నారు.

## మత్స్యకార తీరప్రాంతాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**బిట్రగుంట మే 16 ప్రభాతవార్త** బోగోలు మండల మత్స్యకార తీర ప్రాంత గ్రామాల్లో శనివారం సాయంత్రం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. మే 19వ తేదీన మత్స్యకార భరోసా కార్యక్రమం లో భాగంగా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సభా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని తీర ప్రాంత గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించి గ్రామ కాపులతో సమావేశమయ్యారు.

**దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ఇందులో పాల్గొని మత్స్యకారుల సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం దొరికేలా ఆయన దృష్టికి తీసుకు వెళ్తామని కావున గ్రామ కాపులు స్వచ్ఛందంగా మత్స్యకారులందర్నీ ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం కోసం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారుల హక్కులకు సంబంధించి కొన్ని అపోహలు ఉన్నాయని వాటన్నింటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వారితో మాట్లాడే హామీ ఇవ్వడం జరుగుతుందని కావున ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. మత్స్యకార గ్రామాల్లో కావలి ఎమ్మెల్యేకి గ్రామ కాపులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా కమిటీ చైర్మన్ బీద గిరిధర్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పోలిశెట్టి సోమశిల ప్రాజెక్టు మాజీ కమిటీ చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు మండల టిడిపి కన్వీనర్ ఎం నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు, కావలి బోగోలు అల్లూరు మండల పార్టీ నేతలు గ్రామ కాపులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయికి బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానం సారె సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి మే 16 ప్రభాతవార్త** మం డలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం నుండి సారె రాగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, దుర్గమ్మ ఆలయ నుండి దుర్గమ్మ ఆలయ చైర్మన్ ,జొన్నవాడ కామాక్షితాయి ఆలయ చైర్మన్ దంపతులు మేళతాళాల నడుమ కామాక్షితాయికి సారెనుసమర్పించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వామి అమ్మవార్ల ఉరేగింపును కూడా మోసి భక్తులను ఆనందింప చేశారు. శ్రీశైలం, కాళహస్తి,విజయవాడ కనకదుర్గ్మ ఆల యాల నుండి సారె తీసుకొని రావడం ఇదే ప్రథమం.ఇది శాశ్వతంగా కొనసాగు తుందని ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుమూరు అశోకరెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ,, తిరువాయి పాటి నందకుమార్, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మి. పాలూరు చాముండేశ్వరీ,కీలుకుప్ప శ్రీని వా సులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివి ఎస్ జి.గంగాప్రసాద్ ఎక్స్ అఫీషియో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రారంభోత్సవానికి నోచుకోని అన్నారెడ్డిపాలెం సచివాలయం



విడవలూరు, మే 16 ప్రభాతవార్త:మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆరోపిస్తు న్నారు. సుమారు రెండేళ్ల క్రితమే భవన నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభిం చకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం గ్రామ సచివాలయాన్ని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం గ్రామంలోని తుఫాన్ షెల్టర్ కేంద్రంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజలు నిత్య అవసరాల కోసం దూర ప్రయాణం చేయాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో అన్ని సౌకర్యాలతో నిర్మించిన నూతన భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు ప్రారంభంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వచ్ఛరథం గోడపత్రికల ఆవిష్కరణ

**- ప్రజలు సహకరించాలి**



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కోవూరు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి స్వచ్ఛరథం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ప్రజలు తమ గ్రామాలను స్వచ్ఛగ్రామాలుగా మారేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. తమ ఇంట్లో ఉన్న చెత్తను తడి చెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందించాలన్నారు. మీ ఇంటి దగ్గరకు వచ్చే స్వచ్ఛ రథానికి పొడి చెత్త ఇచ్చి దానికి ఉపయోగపడే ఇంటి సరుకులను తీసుకోవాలన్నారు. తద్వారా గ్రామాలు స్వచ్ఛగ్రామాలుగా మారేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని గ్రామస్తులు ఉపయోగించుకుని కోవూరు మండలాన్ని స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బానాయుడు ఉన్నారు.

## పుస్తకాలను పరిశీలించిన ఎంఈవో



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం జిల్లా విద్యాశాఖ ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలను ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసేలా మండల ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ ఆధ్వర్యంలో సీఆర్ఎంటీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తొలివి డతగా పాఠ్యపుస్తకాలు వచ్చాయని, మరో రెండు విడతలు రావాల్సి ఉందన్నారు. వచ్చిన పుస్తకాలన్నీ క్లాసుల వారీగా ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు జూన్ మొదటి వారంలో విద్యాకిట్లను ఆయా పాఠశాలలకు సకాలంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుదుంతన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీలు ఉన్నారు.

## కన్నుల పండుగగా శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి తెప్పోత్సవం



**బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త :** మిరిమెట్లు గొలిపే బాణాసంచి ఆహ్లాదకరమైన వాతావరణం విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి తెప్పోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. తెప్పోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పెన్నానదిలో ఇసుకవేస్తే రాలనంత జనం వచ్చారు. తెపో ్త్సవం సమయంలో బాణాసం చిని కాల్చా రు. కార్యక్రమానికి ఉభయ కర్తలుగా మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డి- మౌనిజ హైదరా బాద్, పచ్చిపాల వెంకురెడ్డి, ప్రమీలమ్మ నెల్లూరు వారు వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశో క్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ,తిరువాయి పాటి నందకుమార్,పెన్నత్తూరు సుమలత,జొన్నలగడ్డ వరలక్ష్మీ.పాలూరు చాముండేశ్వరీ ,కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా,ముంగ సుధాకర్, రామయణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి.గంగాప్రసాద్ ఎక్స్ అఫిషియా సభ్యులు పర్యవేక్షించారు.

## తేనేటిగల దాడిలో వ్యక్తి మృతి



**సంగం మే 16 ప్రభాతవార్త :** సంగం మండలం పెరమన గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తేనేటీగల దాడిలో వెంకట రమణయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టరం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైసిపి జిల్లా యూట్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చింతంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి



**సీతారామపురం మే 16 ప్రభాతవార్త :** వైసిపి పార్టీ బలోపేతంకు శక్తివంచన లేకుండా కృషి చేస్తు 2029 ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపే లక్ష్య ంగా పనిచేస్తానని నెల్లూరు జిల్లా యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన చింతంరెడ్డి వెంక టేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం వైఫల్యాలు స్థానిక యువతతో కలసి గ్రామగ్రామన వివరిస్తామన్నారు. ఉదయగిరి నియోజకర్గంలో యువతను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న యువనేత మేకపాటి అభినవరెడ్డి అడుగుజాడలలో నడుస్తు యువతలోఉత్సాహం నింపే ందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు..విశ్వాసఘూతుకం వైకాపా నాయకుడు పాదర్తి రాధకృష్ణారెడ్డి



**కోట,మే 16 ప్రభాతవార్త :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సమాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని వైకాపా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి, పాదర్తి రాధకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విద్యానగర్‌లో విలేకర్లతో మాట్లాడారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని,అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు. ఇరాన్ ఇజ్రాయెల్ సాకుగా చూపించి, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రాదకృష్ణారెడ్డి మండిపడ్డారు .ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకొంటున్న మోదీ ప్రభుత్వం ధరల పెంపును ఎలా సమర్థించకుంటుదని ఆయన ప్రశ్నించారు. ధరలు పెంచబోమని ఎన్నికల కు ముందు పదే పదే చెప్పి .ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే.బాధుడు మొదలు పెట్టిందని ధ్వజ మెత్తారు. ఇది విశ్వాస ఘూతకమేనన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరి ంచుకో వాలని రాధకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

## జడ్పీలో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాతవార్త :** జిల్లా ప్రజా పరిషత్ యాజ మాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులు ముగ్గురికి జూనియర్ సహాయకులుగా, ఒక్కరికి ఆఫీస్ సబార్డినేట్‌గా కారుణ్య నియామకాలు చేపట్టారు. కారుణ్య నియామకాలు సహకరించిన జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పీ సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఎంవి విజయ్ కుమార్‌కి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య, కార్యదర్శి వి దేవ ప్రసన్న కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కఠిన చర్యలు

**: యువత బాధ్యతగా వ్యవహరించాలి : సీఐ దుర్గాప్రసాదరావు హెచ్చరిక**





**కొడవలూరు, మే 16 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీ పరిధిలోని సీబీఎన్ కాలనీలో కొడవలూరు సర్కిల్ సీఐ దుర్గాప్రసాదరావు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాలెం గ్రామ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టి 19 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో రూరల్ సబ్‌డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా మంచి వేదికగా ఉన్నప్పటికీ, కొంతమంది దానిని దుర్వినియోగం చేస్తూ వ్యక్తులు, కులాలు, మతాలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు సమాజంలో అశాంతికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. సోషల్ మీడియాలో చేసే ప్రతి పోస్ట్, షేర్, కామెంట్‌పై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని హెచ్చరించారు. తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా వ్యక్తులను కించపరిచే పోస్టులు పెట్టిన వారిపై సైబర్ క్రైమ్ చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకసారి కేసు నమోదైతే భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. స్వేచ్ఛను బాధ్యతగా వినియోగించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా సోషల్ మీడియాను వాడకూడదని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలని, తప్పుడు సమాచారం లేదా వివాదాస్పద పోస్టులు గుర్తించిన వెంటనే వాటిని నిరోధించాలని కోరారు. యువత అనవసర వివాదాల్లో తలదూర్చి తల్లిదండ్రులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించిన సీఐ, చదువు, ఉద్యోగం, వృత్తిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాన్ని అతిక్రమించిన వారిపై మాత్రం ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.

## దోపిడీకి పేటెంట్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిదే

**- ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన ఘనత ఆయనదే - పనులు చేయకుండానే ప్యాకేజీల పేరుతో నిధుల స్వాహా -అవినీతి మకిలిని అందరికి అంటించడానికి అడ్డగోలు విమర్శలు - అక్రమాలు నిరూపిస్తే ఏ చర్యలకైనా మేం సిద్ధం**



**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు, మనుబోలు పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరులు. వైసీపీ పాలనలో నెల్లూరు జిల్లాలో ఇరిగేషన్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. ప్రత్యేకంగా సర్వేపల్లిలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని వందల కోట్లు దోచేశారు. కాకాణి అండ్ బ్యాచ్ దోపిడితో ఇరిగేషన్ వనరులన్నీ నామరూపాలు కోల్పోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక నీటి సంఘాల ఆధ్వర్యంలో రైతుల పర్యవేక్షణలో పారదర్శకంగా పనులు జరుగుతున్నాయి. ప్రతి కాలువ విషయంలో పని చేయడానికి ముందు, తర్వాత జీపీఎస్ ఆధారిత ఫొటోలు తీస్తున్నాం. రైతులకు ఉపయోగపడేలా పనులు జరుగుతుండడం జీర్ణించుకోలేని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవినీతి అంటూ పెడబొబ్బలు పెడుతున్నాడు. అన్నదాతకు ఉపయోగపడేలా పారదర్శకంగా పనులు జరుగుతుంటే ఓర్వలేకపోతున్నాడు. కాకాణి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. మనుబోలు మండలం బద్దెవోలులో కలుజుపై కనీసం పార పెట్టకుండా సర్వీసు రోడ్డు వేసినట్లు, కాలువ పూడిక తీసినట్లు రూ.30లక్షలు డ్రా చేసిన చరిత్ర కాకాణిది. బద్దెవోలులో ఈ అవినీతి దందాని చూపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఒక్కబద్దెవోలులోనే కాదు.. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వందల పనుల విషయంలో ఇలాగే బిల్లులు చేసేసుకున్నారు. అక్కంపేటలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్న దోపిడి పర్వాన్ని మా నాయకుడు సోమిరెడ్డి మీడియాకు ప్రత్యక్షంగా చూపించారు. కాలువల రెగ్యులేటర్లకు గేట్లు బిగించే విషయంలోనూ వందల కోట్ల దోపిడి జరిగింది. వైసీపీ పాలనలో చూసినంత దోపిడి పర్వం, కాకాణి లాంటి నాయకుడిని మా చరిత్రలో చూడలేదు. నెల్లూరులో వేములపాటి చెరువు పేరుతో రూ.80లక్షలు బిల్లులు చేసుకున్నామని, నోటికొచ్చినట్లు మాట్లాడాడు. ఆ చెరువు ఎక్కడుందో కాకాణి చూపించాలి. సర్వేపల్లి రిజర్వాయర్ పరిధిలో నెల్లూరు నగరంలోనూ పారదర్శకంగా పనులు జరిగాయి. ప్రతి పని జరిగే ప్రక్రియను ఫొటోలు, వీడియోలతో రికార్డులు చేసివున్నాం. ప్రతి పనిని 100 శాతం పారదర్శకంగా చేయాల్సిందేనని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పదేపదే చెబుతున్నారు. సోమిరెడ్డి ఆదేశాలతో ఎక్కడా అక్రమాలకు తావు లేకుండా రైతులకు ఉపయోగపడేలా పనులు జరుగుతున్నాయి. పనులు చేస్తేనే బిల్లులు చేయాలని, లేదంటే తానే చర్యలకు సిఫార్సు చేస్తానని అధికారులకు అనేక మార్లు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనులు చేయకుండానే కోర్టులను ఆశ్రయించి బిల్లులు చేసుకుంటున్న చరిత్ర కాకాణి అండ్ బ్యాచ్‌ది. సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిత్యం సోమిరెడ్డిపై అవాస్తవాలను ప్రచారం చేయడమే కాకాణి పనిగా పెట్టుకున్నాడు. గతంలో సోమిరెడ్డి కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులన్నాడు. అవి ఎక్కడున్నాయో చూపలేక ఇప్పుడు కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు.

## సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన



**కావలి, మే 16 ప్రభాతవార్త :** మే 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో జరుగుతన్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, జిల్లా ఎస్‌పి డాక్టర్ అజితవేజెండ్ల కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్టారెడ్డిలు శనివారం అన్నిశాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే మత్స్యకార సేవలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపడుతున్న ఏర్పాట్లపై వారు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, వీఐపి మార్గాలు, ప్రజల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్యం, వైద్య సదుపాయాలు భద్రతా ఏరాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఎం పర్యటనను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, ముఖ్యంగా మత్స్యకార కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరించత విశ్వాసం పెరిగేలా కార్యక్రమం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు నియంత్రణ పార్కింగ్, తాగునీటి పంపిణీ నీడ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. తుమ్మలపెంట గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సిఎం రాకతో ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంల అన్నిశాఖల అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కావలి ఎమ్మెల్యే



**కావలి, మే 16 ప్రభాతవార్త :** దగదర్తి మండలం, కేకేగుంట గ్రామానికి చెందిన కోవూరు రవీంద్రబాబు కొంతకాలంగా కీడ్ని వ్యాధితో బాధపడుతూ నెల్లూరులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఆయనకు ప్రత్యేక వైద్యం అవసరమని తెలపడంతో కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చికిత్స ఖర్చులు భరించలేని స్తితిలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్టారెడ్డిని ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎల్‌ఓసి మంజూరు అయ్యేలా ధరఖాస్తును వేగవంతం చేశారు. ఎమ్మెల్యే చొరవతో అత్యవసరంగా రూ.201832లు ఎల్‌ఓసిని మంజూరు చేయించా సాయాన్ని శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యసమస్యలో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఏసి నూతన ఛైర్మెన్‌గా శివకుమార్ ఏక్రగీవం ఎన్నిక



**కావలి, మే 16 ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికపెన్షన్ ఐక్యకార్యాచరణ సమితి ఏపి జేఏసి కావలి నూతన ఛైర్మెన్‌గా ఎస్. శివకు మార్‌ని శనివారం స్థానిక పెన్షనర్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీసి వైస్ ఛైర్మెన్ -1 బి.మాదవరావు(యూటిఎఫ్) వైస్‌ఛైర్మెన్ -2 వై.సురేష్ (ఎస్టీయూ) వైస్‌ఛైర్మెన్-3 ఆర్.రవికుమార్, పెన్షన్ అసోసియేషన్ వైస్ ఛైర్మెన్-4 డాక్టర్ ప్రతిమ వైస్ ఛైర్మెన్ -5 డాక్టర్ ఉజ్వల సెక్రటరీ, కె.రఘునాథరావు, ఏపిపిఎఫ్ 257 జాయింట్‌సెక్రటరీ 1 శివరామయ్య, బిటిఏ జాయింట్‌సెక్రటరీ2 టి.రఘునాథరెడ్డి, ఆర్టీసి జాయింట్ సెక్రటరీ ఎం.మస్తానయ్య ఏపిటి ఈ 1938 కోశాధికారి వినోద్‌కుమార్, వార్డు సచివాలయంలను ఎన్నుకోవడం జరిగింది. వెంటనే ఐఆర్‌లను పిఆర్‌పి కమిటీ ఛైర్మెన్‌ను నియమించాలని, హెల్త్ కార్డ్స్ ప్రైవేటు ఆసుప్రతిలో ఉపయోగపడేలా నూతన విధానం ప్రకటించాలని పాత బకాయిలు సరెండర్ లీవ్స్ వెంటనే విడతల వారీగా విడుదల చేయాలని కోరారు.

## ఘనంగా శనిదేవుని జయంతి వేడుకలు





**కోవూరు, మే16 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో వెలసి ఉన్న శనీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం జేష్ఠ నక్షత్రం, శనిదేవుని జయంతి వేడుకలు అమావాస్య రోజు రావడంతో ఆలయంలో రుత్వికులు వినోద్ స్వామి, విజయ్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు మాట్లాడుతూ 14 సంవత్సరాలకు ఒక రోజు వచ్చే ఈ జయంతి వేడుకలు ఎంతో ప్రత్యేకమని, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తలాభిషేకం చేశారన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ పరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా పూలంగి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనిదేవుని దర్శించుకుని తైలాభిషేకం చేస్తే వారికున్న కర్మలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం

## వేసవి విజ్ఞాన శిబిరాలు సద్వినియోగం



**కోవూరు, మే 16 ప్రభాతవార్త :** ఈ వేసవిలో చిన్నారులు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శనివారం డ్యాన్స్ మాస్టర్ పీఎస్ మూర్తి ఆధ్వర్యంలో చిన్నారులకు డ్యాన్స్ క్లాసులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల్లో పాల్గొనడం వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీశైల, మునీంద్ర, రంతుల్లా , విద్యార్థులు ఉన్నారు.

## నిండు ప్రాణాలు బలిగొంటున్న అక్రమ మైనింగ్ కాకాణి

**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, అక్రమ ఇసుక,అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టి, అక్రమాలకు పాల్పడు తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల స్థానిక ప్రజలతో కలిసి నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలో ఉన్న జిల్లా మైనింగ్ శాఖ కార్యాలయంలో మైనింగ్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ (DDMs) ని కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి కందలపాడులో తవ్వి తరలిస్తున్న గ్రావెల్ క్వారీకి అనుమతుల కాల పరిమితి అయిపోయిందని కాకాణి ముందు స్వయంగా ఒప్పుకున్న మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మైనింగ్ అనుమతులు లేకుండా ఏఎంఆర్ సంస్థ అక్రమ రాయల్టీ వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాకాణి ఏఎంఆర్ సంస్థకు అక్రమంగా రాయల్టీ వసూళ్ళు చేసుకునే హక్కు ఎక్కడిది? ఎవరిచ్చారు అధికారం ఏఎం ఆర్ సంస్థ మైనింగ్ శాఖ అనుమతులు లేనిచోట వసూలు చేసే అధికారం లేదని కాకాణికి తెలిపిన మైనింగ్ శాఖ అధికారి సామాన్యుల బెదిరించేందుకు పోలీసుల అవతారమెత్తిన ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి నెల్లూరు జిల్లాలో, ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుంది కందలపాడులో తరతరాలుగా పేదలు నమ్ముకుని సాగు చేసుకుంటున్నా భూములను గ్రావెల్ మాఫియా కొల్లగొడుతున్నారూ సోమిరెడ్డి నెలకు 15 లక్షల నుండి 20 లక్షలు పేదల కడుపు కొట్టి కందలపాడు మైనింగ్ లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు సోమిరెడ్డి తాను కందలపాడు గ్రామంలో అక్రమ వసూళ్లకు పాల్పడడం లేదని దేవుని ముందు ప్రమాణం చేసి, తన నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలి అక్రమ మైనింగ్‌కు సంబంధించిన అన్ని వివరాలను, ఆధారాలతో సహా జిల్లా మైనింగ్ శాఖ అధికారి (డీడీ)కి అందజేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాం కందలపాడుకు ఇచ్చిన మైనింగ్ అనుమతుల గడువు గత నెల తోనే ముగిసిపోయినా మైనింగ్ ను ఎందుకు సాగిస్తున్నారు కందల పాడు గ్రామంలో ఇప్పుడు తవ్వి తరలిస్తున్న, గ్రావెల్ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది సోమిరెడ్డి చేస్తున్న అనేక అవినీతి పనులపై ప్రమాణం చేయమని అడిగా చేయలేదు ,ఈ కందల పాడు అంశంపై ప్రమాణం చేయడానికి సోమిరెడ్డి సిద్ధమా అని సవాల్ విసురుతున్నా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లకు నెలవారీ ముడుపులు చెల్లించడానికే ఏఎంఆర్ సంస్థ దోపిడీకి పాల్పడుతున్నారు పేదవాడు తన పొలానికి ఒక ట్రిప్పు మట్టి తోలుకోవాలన్నా లేదా ఇళ్ల నిర్మాణానికి లెవలింగ్ చేసుకోవాలన్నా కూడా ఏఎంఆర్ సంస్థ అక్రమంగా రాయల్టీ వసూలు చేస్తూ సామాన్యులను పీడిస్తోంది మైనింగ్ అనుమతులు లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల తాటి చెట్టు లోతు గుంతల్లో పడి జంతువులు, మను షులు, ప్రాణాలు కోల్పోతున్నారు నిబంధనల ప్రకారం కేవలం అనుమతి ఉన్న చోట మాత్రమే రాయల్టీ వసూలు చేయాల్సిన ఏఎంఆర్ సంస్థ, జిల్లాలో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తోంది ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు తమ వాహనాలకు పోలీస్ స్టిక్కర్లు వేసుకుని రోడ్లపై తిరుగుతున్నారు మైనింగ్ లేదా పోలీస్ అధికారులకు ఉండాల్సిన అధికారాలను ఏఎంఆర్ ప్రతినిధులు చేతుల్లోకి తీసుకుని, వాహనాలను అడ్డగించి బలవంతంగా పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు జిల్లాలో విచ్చలవిడిగా అక్రమాలు చేస్తున్న ఏఎంఆర్ సంస్థ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి విరు వూరు ఇసుక రీచ్ లో సంగం పెట్రోల్ బంకుకు సంబంధించిన ఫోన్ పే క్యూఆర్ కోడ్‌ని పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు 2014 2019లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కందలపాడు క్వారీకి అనుమతులు వచ్చాయి 2019లో మేము అధికారంలో ఉన్న పుడు పార్టీలతో సంబంధం లేకుండా కందల పాడు గ్రామస్తుల కోరిక ప్రకారం, వారికి నష్టం కలగకుండా గ్రావెల్ క్వారీలో తవ్వకాలు జరపకుండా అడ్డుకున్నాం 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కందలపాడులో గ్రావెల్ మైనింగ్ ను ప్రారంభించారు కందలపాడు గ్రామంలో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది, పేదలకు ఎప్పుడూ అండగా నిలుస్తాం.

## డాక్టర్ జి.విజయ్‌కుమార్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న ట్రస్టు నిర్వాహకులు



**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-విద్య :** డాక్టర్ జి. విజయ్‌కుమార్ మరణానంతరం ఆయన ఆశయాల్లో భాగంగా నెల్లూరు హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయటం, హత్య చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయటం కోసం ట్రస్టు సభ్యులుగా ఏర్పడి ప్రస్తుతం విజయ్‌కుమార్ ఆశయాలకే ట్రస్టు సభ్యులు తూట్లు పొడుస్తున్నారని విజయ్‌కుమార్ మిత్ర మండలి సభ్యులు అరిగె శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డాక్టర్ విజయ్ కుమార్ హాస్పిటల్‌ను ఓ కార్పోరేట్ సంస్థకు లీజుకు ఇవ్వాలి అనుకోవటం దారుణమన్నారు. ప్రస్తుతం ఈ హాస్పిటల్‌ను లీజుకు ఇస్తే అక్కడ సిబ్బంది రోడ్డున పడతారని కూడా మర్చిపోయి వ్యవహరించటం విచారకమన్నారు. ట్రస్టుగా ఏర్పడిన తరువాత సభ్యులు చెప్పిన కుటుంబ ఆరోగ్య కార్డు పథకం, రూ. 100 రూపాయలకు సంవత్సరం పాటు పేదలకు ఉచిత కన్సల్టేషన్, పరీక్షల్లో రాయితీ, ఇవటీ అమలు చేయకపోవటం ట్రస్టు ఆశయాలకు భంగం కలిగించటమేనని దుయ్యబట్టారు. డాక్టర్ జివికే బ్రతికి ఉన్న రోజుల్లో ఎవరిని అయితే వ్యతిరేకించారో, అయన మరణానంతరం గత 10 సంవత్సరాలుగా ఆయన వర్ధంతి సభలకు కూడా రాని వ్యక్తులు నేడు జివికే వర్ధంతి పేరుతో ట్రస్టు నిధులను దారిమళ్లించటం జరగలేదా అని ప్రశ్నించారు. హాస్పిటల్‌ను లీజుకు ఇవ్వాలకున్న నిర్ణయాన్ని ట్రస్టు సభ్యులు ప్రజా సంఘాలకు కానీ, పౌర సమాజానికి కానీ, పుర ప్రముఖులకు కానీ తెలియజేయకపోవటం లీజు పేరుతో ఆస్తులను కాజేసేందుకు చేసే కుట్రలో భాగమేనని ఆరోపించారు. డాక్టర్ జివికే చనిపోక ముందే ఓ వీలునామాను తయారు చేశారని, దానిని తుంగలో తొక్కి నకిలీ వీలునామాను తెరపైకి తీసుకువచ్చింది ఏవ్వరూ అని ప్రశ్నించారు. కోవూరులోని జివికే తల్లిం పేరుతో ఉన్న 5 ఎకరాల పొల్లాన్ని ఏ స్వలాభంతో ఆయన తమ్ముడు వేణుకు బదిలీ చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జివికే ఆశయాల సాధన కోసం పాటుపడతామని ఏర్పడ్డ ట్రస్టు నేడు ఆయన ఆశయాలను కూనీ చేస్తూ జివికే ఆస్తులను నకిలీ వీలునామాలతో ట్రస్టుకు బదిలీ చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ట్రస్టు నిర్వాహకులు బుద్ధితెచ్చుకుని జివికే ఆశయాలసాధనకు పాటుపడాలని లేకుండా మిత్ర మండలి సభ్యులు అందరూ ఏకం అయి ఉద్యమిస్తామన్నారు.

## వైసిపిలో అరాచకాలు చేసిన వ్యక్తులు జనసేనలోకి అవసరమా



**కావలి, మే 16 ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో వైసిపిలో అరాచకాలు చేసిన వ్యక్తులు జనసేన పార్టీలోకి రావడం అవసరమా అని వారితో బేరసారాలు చేస్తున్న వారిపట్ల జనసేన పార్టీ అదిష్టానం అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ యూత్ లీడర్ చంటి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక జర్నలిస్ట్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్దాంతాలకు అనుగుణంగా ఇక్కడి నాయకులు పనిచేయడం లేదని మొదటి నుంచి ఉన్న కార్యకర్తలను వదిలివేసి ఎన్నికల ముందు ఎన్నికల తరువాత వచ్చిన ఇతర పార్టీనాయకులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఇది పార్టీ సంస్కృతికి మంచిపద్ధతి కాదని తెలిపారు. కావలి జనసేన నాయకుడు కోట్లాది రుపాయలతో డీల్ కుదుర్చుకొన్నట్లు ఆడియా రికార్డులు కూడా ఉన్నాయని బయటపెడితే పార్టీ పరువు పోతుందని మౌనంగా ఉన్నామని తెలిపారు. పార్టీ సభ్యతాలకు కూడా వైసిపి పార్టీచేత డబ్బులు తీసుకొని చేశారని తెలిపారు. ఇలాంటి నేతలపై పార్టీ అదిష్టానం చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ కోసం పనిచేసిన మాలాంటి యువత భవిష్యత్తు మనగడకే ప్రమాదమని తెలిపారు. రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవులలో పార్టీకోసం పనిచేసిన మాలాంటి కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని లేని యడల మేముసైతం ప్రశ్నించేందుకు వెనుకాడబోమని తెలిపారు.

# వేదగిరి క్షేత్రంలో హుండీల ద్వారా సమకూరిన ఆదాయం 11,13,340 రూపాయలు



**నెల్లూరు అగ్రికల్చర్, మే 16, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేదగిరి క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసిం హస్వామి వారి దేవస్థానంకు రూ.11లక్షల 13 వేల 340 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ ఇందు పూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, దేవస్థాన కార్యని ర్వహణాధికారి వేమూరి గోపి సంయు క్తంగా శుక్రవారం రాత్రి తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన హుండీల ద్వారా 9 లక్షల 26 వేల 450 రూపాయలు, కొండి కాసుల హుండీ ద్వారా 1లక్షా 62 వేల 499 రూపాయలు, అన్న ప్రసాద హుండీల ద్వారా 24 వేల 391 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. అంతే కాకుండా 3 గ్రాముల 800 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, 50 గ్రాముల మిశ్రమ వెండి వస్తువులను భక్తులు హుండీలో సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ ఆదాయం 28 రోజులకు గాను వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ నెల్లూరు డివిజన్ పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్ బాబు పర్యవేక్షణలో దేవస్థాన ప్రధాన అర్చకులు మాధవగిరి భాస్కరాచార్యులు, అర్చకులు మాధవగిరి వెంకట కృష్ణమాచార్యులు, మాధవగిరి వెంకట అప్పలాచార్యులు మాధవగిరి నరసింహమూర్తి, సభ్యులు ముత్తుంశెట్టి శీనయ్య, చెరుకూరు సింహాద్రి, బేళ్ళుమ్ శ్రీనివాసులురెడ్డి, సండి మురళి యాదవ్, తోడేటి మురళి, పురిణి సరస్వ తమ్మ, వివిధ బ్యాంకుల విశ్రాంత ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు జొన్నవాడ, ఆంధ్రకేసరి నగర్ నెల్లూరు బ్రాంచ్ సిబ్బ ంది, దేవస్థాన సిబ్బంది, భక్తుల సమక్షంలో హుం డీల లెక్కింపు కార్య క్రమం నిర్వహిం చారు. శ్రీవార్ల సేవా సమితి నెల్లూరు వారు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయాన్ని అర్చక స్వాములు ద్వారా స్వామివారి సమక్షంలో ఆలయ కార్యని ర్వహణాధికారి గోపి,శ్రీవేదగిరి లక్ష్మీనర సింహ స్వామి వారికి విన్నవించడమైంది.

## గ్రామ పంచాయితీ కార్యాలయము, నార్తు రాజుపాళెం

కొడవలూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.04/2026 తేది: 15.05.2026

### టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలము, నార్త్ రాజుపాళెం గ్రామ పంచాయితీకి 2026-2027 సంIIనకు అనగా తే:01.04.2026 ది. నుండి తే: 31.03.2027 ది. వరకు ఈ క్రింది షెడ్యులులో తెలిపిన ప్రకారము సీల్డు టెండరులు కోరబడుచున్నవి. టెండర్ల యందు పాల్గొనదలచిన వారు తే: 23-05-2026 ది న మధ్యాహ్నం గంII 2.00 నిIIల వరకు డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలు చేయవచ్చును. తే: 23-05-2026 ది సాయంత్రము గంII 4.00 నిIIలకు టెండరు దారుల సమక్షమున టెండర్లు తెరవబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | టెండర్ వివరములు(తే:01.04.2026 ది. నుండి తే:31.03.2027ది.వరకు) | ధరావత్తు |
|---|---|---|
| 1. | 2026-2027 సంIIనకు వీధి విద్యుత్ దీపములు, విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు | రూ.500/- |
| 2. | 2026-2027 సంIIనకు PWS స్కీము విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు | రూ.500/- |
| 3. | 2026-2027 సంIIనకు గ్రామపంచాయితీకి అవసరమగు I.f. ఫారములు, రిజిష్టరు మరియు స్టేషనరీ సరఫరా చేయుటకు | రూ.500/- |
| 4. | 2026-2027 సంIIనకు ప్రజారోగ్యము మరియు పారిశుద్ధ్య వస్తువులు, సామగ్రి మరియు పనిముట్లు సరఫరా చేయుటకు | రూ.500/- |
| 5. | 2026-2027 సంIIనకు PWS మోటార్లు, పంపుసెట్లు, స్టార్టర్లు మరియు ఇతరములు రిపేర్లు మరియు రివైండింగ్ చేయుటకు | రూ.500/- |
| 6. | 2026-2027 సంIIనకు గ్రామ పంచాయితీ యందు ఈ దిగువ సూచించిన సేవలు అందించుటకు కాంట్రాక్టు లేబరును 23 మందిని సరఫరా చేయుట కొరకు 1) శానిటరీ మేస్త్రీ, 2) ట్రాక్టరు డ్రైవరు-1, 3) ఎలెక్ట్రీషియన్లు-2, 4) PWS ఆపరేటర్లు-6, 5) వీధులు మరియు సైడు కాలువలు శుభ్రపరచుట కొరకు-13, మొత్తం 23 మంది. | రూ.5000/- |

**గమనిక:** షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము పంచాయితీ వారిది టెండరు తేదీ నాడు సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయము పనివేళలో స్వీకరించబడును. విధి నిర్వహణలో ఏదైన ప్రమాదములు జరిగిన పంచాయితీవారు బాధ్యులు కారు, ఎటువంటి నష్ట పరిహారం చెల్లించబడదు.

**సం/- వై.విజయ్‌కుమార్,** పంచాయితీ కార్యదర్శి, నార్తు రాజుపాళెం గ్రామ పంచాయితీ కొడవలూరు మండలము, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

## గ్రామ పంచాయితీ కార్యాలయము, కమ్మపాలెం

కొడవలూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.05/2026 తేది: 15.05.2026

### టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలము,కమ్మపాలెం గ్రామ పంచాయితీకి 2026-2027 సంIIనకు అనగా తే:01.04.2026 ది. నుండి తే: 31.03.2027 ది. వరకు ఈ క్రింది షెడ్యులులో తెలిపిన ప్రకారము సీల్డు టెండరులు కోరబడుచున్నవి. టెండర్ల యందు పాల్గొనదలచిన వారు తే: 23-05-2026 ది న మధ్యాహ్నం గంII 2.00 నిIIల వరకు డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలు చేయవచ్చును. తే: 23-05-2026 ది సాయంత్రము గంII 4.00 నిIIలకు టెండరు దారుల సమక్షమున టెండర్లు తెరవబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | టెండర్ వివరములు(తే:01.04.2026 ది. నుండి తే:31.03.2027ది.వరకు) | ధరావత్తు |
|---|---|---|
| 1. | 2026-2027 సంIIనకు వీధి విద్యుత్ దీపములు, విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు | రూ.100/- |
| 2. | 2026-2027 సంIIనకు PWS స్కీము విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు | రూ.100/- |
| 3. | 2026-2027 సంIIనకు గ్రామపంచాయితీకి అవసరమగు I.f. ఫారములు, రిజిష్టరు మరియు స్టేషనరీ సరఫరా చేయుటకు | రూ.100/- |
| 4. | 2026-2027 సంIIనకు ప్రజారోగ్యము మరియు పారిశుద్ధ్య వస్తువులు, సామగ్రి మరియు పనిముట్లు సరఫరా చేయుటకు | రూ.100/- |
| 5. | 2026-2027 సంIIనకు PWS మోటార్లు, పంపుసెట్లు, స్టార్టర్లు మరియు ఇతరములు రిపేర్లు మరియు రివైండింగ్ చేయుటకు | రూ.100/- |
| 6. | 2026-2027 సంIIనకు గ్రామ పంచాయితీ యందు ఈ దిగువ సూచించిన సేవలు అందించుటకు కాంట్రాక్టు లేబరును 7 మందిని సరఫరా చేయుట కొరకు 1) ఎలెక్ట్రీషియన్లు-1 2) PWS ఆపరేటర్లు-5 3) వీధులు మరియు సైడు కాలువలు శుభ్రపరచుట కొరకు- 1, మొత్తం 7 మంది. | రూ.1000/- |

**గమనిక:** షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము పంచాయితీ వారిది టెండరు తేదీ నాడు సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయము పనివేళలో స్వీకరించబడును. విధి నిర్వహణలో ఏదైన ప్రమాదములు జరిగిన పంచాయితీ వారు బాధ్యులు కారు, ఎటువంటి నష్ట పరిహారం చెల్లించబడదు.

**సం/- ఎం.మనోహర్,** పంచాయితీ కార్యదర్శి, కమ్మపాలెం గ్రామ పంచాయితీ కొడవలూరు మండలము, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

## పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- పొగాకుబోర్డు ఎదుట రైతుల నిరసన**

**ఆత్మకూరు, మే 16, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద శనివారం పొగాకు రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, చంద్ర నారాయణస్వామి, లక్కుప్రసాద్‌లు రైతులతో కలిసి కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ రెండేళ్ళుగా పొగాకు కు సరైన ధర లేక పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ళుగా 250రూపాయలకు మంచి ధర పలకడం లేదని 300రూపాయలు దాటితేనే తమకు గిట్టుబాటు ధర లభిస్తుందని వెంటనే రైతులకు న్యాయమైన ధర కల్పించాలన్నారు. ఈసంవత్స రం నాణ్యమైన పొగాకు పండించి కూడా గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని , ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా ధరలుంటే అప్పులతో రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కకుంటే త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిసిపల్లి పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారి సునీల్‌కుమార్ రైతులతో మాట్లాడి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం నాగేశ్వరరావు, కోట సుబ్బయ్య, చాగం శ్రీనివాసులురెడ్డి, రాజా రెడ్డి , మాలేపాటి సుబ్బయ్య, ఆరికట్ల రామచంద్రయ్య, యర్రగంగు వెంకటేశ్వర్లు, చంద్ర వెంకటేశ్వర్లు, చంద్ర రాజా తదితరు మర్రిపాడు క్లస్టర్స్ , చుట్టుప్రక్కల క్లస్టర్స్ పొగాకు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆదురుపల్లిలో కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ

**- బాల బాలికల్లో ఆరోగ్య చైతన్యం - నాయకత్వ లక్షణాల పెంపు**



**చేజర్ల, మే 16, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం ఆదురుపల్లి జడ్పీ హైస్కూల్‌లో శనివారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. జిల్లా ఐసీడీఎస్ పీడీ బి.హేనా సుజన్ సూచనల మేరకు, ఆత్మకూరు ప్రాజెక్టు సీడీపీవో పి.సునీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కిశోర బాలబాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, విద్యా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, మెన్స్ట్రువల్ హైజీన్, బాల్య వివాహాల నివారణ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 112, 181 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా స్పందించి, తాము తెలుసుకున్న విషయాలను స్వయంగా వివరిస్తూ చురుకుదనాన్ని ప్రదర్శించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు వివిధ గ్రూపు యాక్టివిటీలు, వినోదాత్మక ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నుండి సెంటర్ అడ్మిన్ ఎస్కే షహనాజ్, కేస్ వర్కర్లు జి.సాధన, పి.శారదలు పాల్గొని కిశోరి వికాసానికి సంబంధించిన అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదురుపల్లి సూపర్‌వైజర్ ఎం.పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదురుపల్లి సచివాలయం ఎంఎస్‌కే వి.లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



**దగదర్తి, మే16, ప్రభాతవార్త :** దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం అవగాహన ర్యాలీ కార్యక్రమం శనివారం జరిగింది. ప్రజల్లో డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ ఏడాది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిచ్చిన డెంగ్యూ నియంత్రణకు సమాజ భాగస్వామ్యం చేస్తూ చెక్, క్లీన్ అండ్ కవర్ అనే నినాదంతో అవగాహన కల్పిస్తూ దోమల నివారణ- ఆరోగ్య రక్షణ, నిల్వ నీటిని తొలగిద్దాం- డెంగ్యూను తరిమికొడదాం అంటూ నినదించారు. ఈ సందర్భంగా నెల్లూరు సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లు మాట్లాడారు. వర్షాకాలం రాబోతున్న తరుణంలో డెంగ్యూ వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎడిస్ దోమలు డెంగ్యూని వ్యాప్తి చేసే ఏడిస్ ఈజిప్ట్ దోమలు పగటి పూట మాత్రమే కుడతాయని, ఇవి స్వచ్ఛమైన నీటిలోనే పెరుగుతాయని ఇళ్లలో కుండలు, పాత టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్ కప్పులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వ పాత్రలపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని పాటించాలని చెప్పారు. డెంగ్యూ పట్ల భయం వద్దు- అవగాహనే ఆరోగ్యానికి రక్ష, మీ పరిసరాలను పొడిగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వండి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు, చంద్రశేఖర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర హెల్త్ అసిస్టెంట్ స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలధార-జలహారతితో రైతుల్లో రెట్టింపు ఉత్సాహం



**కోట, మే 16 ప్రభాతవార్త :** ఎండలతో నిర్జీవమైన నేలపై వర్షపు చినుకు పడితే ఎలా జీవం మేల్కొంటుందో ఇప్పుడు జలధార-జలహారతి పనులతో కోట మండలంలో అదే దృశ్యాలు కనిపిస్తున్నాయి. పూడిక తీతతో మళ్లీ ఊపిరిపీల్చుకుంటున్నాయి. కాలువలు నిండుకుండలా మారి చెరువుల్లో పెరుగుతున్న భూగర్భజలాలు రైతుల జీవితాల్లో కొత్త ఆశలు రేపనున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్‌కు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కోట మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 47 పనులు మంజూరైనట్లు ఎంపిడిఓ ఆర్.దిలీప్‌కుమార్ చెప్పారు. 17 పనులు ఇప్పటికే ప్రారంభించామని చెప్పారు. మరో 30 పనులు సోమవారం నుంచి ప్రారంభమవుతాయన్నారు. జలహారతి-జలధార పనులు ఉపాధి హామీ పనులకు అనుసంధానమైన చెరువులు, కాలువల్లో పూడిక తీత వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం గ్రామ పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో వెలసి ఉన్న శనీశ్వర స్వామి దేవస్థానంలో శనివారంశని జయంతి వేడుకలు సందర్భంగా దేవస్థాన ప్రాంగ ణంలో దాతల సహకా రంతో పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్ర మాన్ని చేపట్టా రు. ఈ కార్యక్రమంలో స్వామి వారి సేవకులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోవూరు ఎస్సై ముత్యాలరావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## సిఎంఓ నుంచి ఉదయభాస్కర్‌కు ఫోన్

**కోట, మే 16 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కోటలోని ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ బాధితుడు ఉదయభాస్కర్‌కు ఫోన్‌కాల్ వచ్చింది. ఈ సందర్భంగా మీ సమస్య పరిష్కారానికి వివరాలు తెలియజేయాలని సిఎంఓ అధికారులు ఆయన్ను కోరారు. 1994లో నాటి డిపో మేనేజర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి 32 మందిని టెండర్ ద్వారా కోట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో గదులు నిర్మించుకున్నట్లు కోరారు. దీంతో ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో 32 మంది చిరు వ్యాపారులు గదులు నిర్మించుకుని జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. అయితే తమకు శాశ్వతమైన ఉపాధిభద్రత కల్పించాలని ఉదయభాస్కర్ సిఎంఓ అధికారులకు వివరించాడు. మీ సమస్యను సిఎంఓ కార్యాలయం నుంచి కలెక్టర్‌కు పంపుతున్నట్లు ఉదయభాస్కర్‌కు అధికారులు తెలిపారు.

## నేడు శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి 16 రోజుల పండుగ



**నెల్లూరు అగ్రికల్చర్, మే 16, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం, నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం స్వామివారి పదహారు రోజుల పండుగ జరుగుతుందని దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి సంయుక్తంగా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఈనెల 2వ తేదీ జరిగిన శ్రీ స్వామివారి కళ్యాణం నేపథ్యంలో ఆదివారం పదహారు రోజుల పండుగ జరుగుతుందని, ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 8గంటలకు స్వామి వారికి, 8.30గంటలకు ఆదిలక్ష్మీ అమ్మవారి మూలవర్లకు పంచామృత అభిషేకం, సాయంత్రం 7గంటలకు ద్వాదశారాధన తదుపరి విశేష ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. భక్తులెల్లరు విచ్చేసి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉదయగిరిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**ఉదయగిరి, మే 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ప్రతి వ్యక్తి తన పరిసరాల పరిశుభ్రతపై కనీస బాధ్యత, అవగాహన కలిగి ఉండాలన్నారు. మన ఇల్లు, వీధి, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత స్థాయిలో మార్పు ప్రారంభమైనప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పేరుతో డిపోలు మూసివేయడం సరికాదు



**ఉదయగిరి, మే 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏపీపీటీడీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉదయగిరి ఆర్టీసీ డిపో వద్ద శనివారం గేట్ సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో విద్యుత్ బస్సుల ఏర్పాటు చేయడానికి డిపోలను మూసివేసి ప్రైవేటీకరణ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ డిపోలో ఉన్నటువంటి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, కృష్ణ, విజయభాస్కర్‌రెడ్డి, రాంబాబు, జానీ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటిద్దాం డెంగ్యూను జయిద్దాం



**వింజమూరు, మే 16, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం మానవ సమాజం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న కొన్ని రకాల అంటు వ్యాధులు నేటికి సవాల్‌గా మారుతున్నాయని అటువంటి వాటిలో ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధి ఒకటని జిల్లా ప్రభుత్వ విశ్రాంత వైద్యులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు కే.మాశి లామణి పేర్కొన్నారు. శనివారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక వైద్యశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. డెంగ్యూ రహిత సమాజ స్థాపన ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రభుత్వం, వైద్యులు అందించే ఆరోగ్య సూచనలు పాటిస్తూ మన ఇళ్లను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టడం సాధ్యమవుతుందన్నారు. డెంగ్యూ అనేది ఒక రకమైన వైరస్ వల్ల వచ్చే జ్వరం. ఎడిస్ ఈజిప్ట్ అనే ఆడ దోమ కాటు ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. ఈ ఆడదోమ కాటు ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. ఈ ఆడదోమ సాధారణంగా పగటి పూట లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే కుడతాయన్నారు. అంతే కాకుండా ఇవి మురికి నీటిలో కాకుండా మన ఇళ్లల్లో లేదా పరిసరాలలో నిల్వ ఉండే శుభ్రమైన మంచినీటిలో మాత్రమే గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయి అన్నారు. దోమ కుట్టిన 3 నుండి 14 రోజుల్లో అకస్మాత్తుగా తీవ్రమైన అధిక జ్వరం రావడం కండరాలు కీళ్ల నొప్పులు కళ్ళ వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి, తలనొప్పి శరీరంపై ఎర్రటి దుద్దుర్లు రావడం తీవ్రమైన నీరసం వాంతులు, ఆకలి మందగించడం రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గిపోవడం ముక్కు, చిగుళ్లలో రక్తం కారడం లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. కనుక వర్షాకాలం ముందుగానే దోమలు పెంపొందే స్థావరాలను గుర్తించి వాటిని నిర్మూలించాలన్నారు. కనుక ప్రతి ఒక్కరూ మన ఇల్లు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈఓ సీహెచ్ హెబ్సిబా, ప్రేమలీల, జయరాజ్, సంకే శాలిని, శాంతి మరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ శాంతి సదస్సు

**కోవూరు, మే16 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆదివారం ఉదయం 10 గంటలకు అమెరికా యుద్ధోన్మాదం ప్రపంచ శాంతిపై సదస్సు నిర్వహిచడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ గౌస్ లాజామ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ నాయకులు అరుణ్‌కుమార్ పాల్గొంటారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు మండలంలోని యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి



**వింజమూరు, మే 16, ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి ఏ.వాసు తెలిపారు. అర్హతగా ఉన్న ప్రతి రైతుకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకునేందుకు అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని వ్యవసాయాధికారి పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు మినహా అన్ని రకాల పట్టా భూములకు ఈ సంఖ్య కేటాయించబడుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు పక్రియ పూర్తి చేయాలని కోరారు. నమోదు కోసం రైతులు తమ పట్టాదారు పాస్ బుక్కు లేదా వన్ బి పత్రం ఆధార్ కార్డు ఆధార్ కు లింకు అయిన ఫోన్ నెంబర్ ఉన్న మొబైల్ వెంట తీసుకెళ్లాలన్నారు. ఈ సరైన ధృవపత్రాలతో రైతులు వారి గ్రామంలోని రైతు సేవా కేంద్రం లేదా గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదిస్తే ఈ నమోదు పక్రియలో సహాయం చేస్తారని ఆయనతెలిపారు. రైతుల సౌలభ్యం కొరకు గ్రామ స్థాయిలోనే నమోదు సౌకర్యం కల్పించామని ఎవరు మండల కేంద్రానికి రావాల్సిన అవసరం లేదన్నారు. పథకాల లబ్దికి ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారంగానే అందజేస్తామని తెలిపారు. కాబట్టి రైతులు ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకోకుండా వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఎరువుల సరఫరా వ్యవసాయ యాంత్రీకరణ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఏ పథకాన్ని పొందాలన్నా విశిష్ట గుర్తింపు తప్పనిసరన్నారు.

## ఎస్వీపీఎం మేజర్ డిస్ట్రిబ్యూటరీకి సోమశిల జలాల విడుదల



**బిట్రగుంట మే 16 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ రైతులకు సాగునీటి పరంగా ఊరటనిచ్చే ముఖ్య కార్యక్రమం శనివారం బోగోలు మండలంలో జరిగింది. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు బోగోలు మండలం పరిధిలోని కావలి కాలువ 33 కిలో మీటర్ల వద్ద నుంచి ఎస్వీపీఎం మేజర్ డిస్ట్రిబ్యూటరీకి సోమశిల ప్రాజెక్టు జలాలను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా అధికారులు, రైతు నాయకులు, నీటి సంఘాల ప్రతినిధులు కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సాగు పనులకు రైతులు సిద్ధమవుతున్న నేపథ్యంలో సాగునీటి అవసరం అధికంగా ఉన్న పరిస్థితిలో ఎమ్మెల్యే నీటి విడుదలపై ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి నీరు అందేలా అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు వేగంగా చర్యలు తీసుకుని ఎస్వీపీఎం మేజర్ డిస్ట్రిబ్యూటరీకి నీటిని విడుదల చేశారు.పాల్గొన్న సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రైతుల పంటలు బాగా పండాలంటే సమయానికి నీరు అందడం చాలా ముఖ్యమని, ఆ దిశగా ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.నీటి పారుదల శాఖ డీఈలు శరత్ కుమార్, సత్య ప్రసాద్, ఏఈలు పాల్గొని నీటి విడుదల ప్రక్రియను పర్యవేక్షించారు. అధికారులు మాట్లాడుతూ, విడుదల చేసిన నీరు ఎస్వీపీఎం మేజర్ డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని పలు గ్రామాల సాగుభూములకు ఉపయోగపడుతుందని తెలిపారు. నీటి వినియోగంలో రైతులు పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, మునగాల కృష్ణారెడ్డి, శ్రీహరి నాయుడు, చే రెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘ సభ్యులు, రైతులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కాలువలోకి నీరు ప్రవహించడం చూసి రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ౖతులు మాట్లాడుతూ, సాగునీటి కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎమ్మెల్యే చొరవతో సోమశిల నీరు విడుదల కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పంటల సాగుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, రైతుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తున్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.కావలి నియోజకవర్గంలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గారు తీసుకుంటున్న చర్యలు రైతుల్లో నూతన ఆశలు నింపుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## కష్టజీవుల కూతురి విజయగాథ.. గౌడ సంఘం అండ

**: ఇంటర్లో 988 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు**



**విడవలూరు, మే 16 ప్రభాతవార్త:** మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓ పేద గీత కార్మిక కుటుంబం కూతురు తన ప్రతిభతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, తల్లిదండ్రుల కష్టాలను చిన్న వయసులోనే అర్థం చేసుకున్న దద్దోలు ఉషారాణి చదువుపై దృష్టి పెట్టి ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు అందుకుంది.ఉషారాణి తల్లిదండ్రులు గీత కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చెట్లెక్కి కష్టపడుతూ తమ పిల్లలు మంచి భవిష్యత్తులో ఉండాలని కలలు కంటున్నారు. ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా కుమార్తెను ఉన్నత స్థాయికి చేర్చాలనే ఆశతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాంటి కుటుంబం నుంచి వచ్చిన ఉషారాణి ప్రతిభను గుర్తించిన గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఆమెను తమ ఇంటి బిడ్డగా భావించి ఘనంగా సన్మానించారు. విద్యలో సాధించిన ప్రతిభకు గుర్తింపుగా రూ.5 వేల నగదు బహుమతిని అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాల పిల్లలు కూడా అవకాశాలు లభిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ఉషారాణి నిరూపించిందని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రభుత్వం గుర్తించి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మురికి కూపంగా మారిన తలమంచి గ్రామం

**: రింగ్ రోడ్పై చెత్త కుప్పలు : ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు**



**కొడవలూరు, మే 16 ప్రభాతవార్త :** మండలంలోని తలమంచి గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు దారుణంగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తలమంచి రైల్వే గేట్ నుంచి రింగ్ రోడ్ మీదుగా తలమంచి గ్రామానికి వచ్చే ప్రయాణికులు రోడ్డుపై పేరుకుపోయిన చెత్తతో ఇబ్బందులు పడుతు న్నారు. నిత్యం మూడు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రోడ్డుపైనే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. చెత్తను సమయానికి తొలగించకపోవడంతో రహదారి మురికి కూపంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రింగ్ రోడ్ మొత్తం చెత్తతో కమ్ముకుపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు .అయినప్పటికీ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యపై స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేస్తున్నా, స్థానికంగా మాత్రం ఆ ఆదేశాలు అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.వెంటనే చెత్తను తొలగించి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో 23 నెలల్లో సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్

### - జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్



**కోట, మే 16 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి పాలనలో 23 నెలల కాలంలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి పరుగులు తీసిందని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాల అమలుపై సీఎం చంద్రబాబునాయుడు హామీలిచ్చారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పథకం కింద ఇప్పటివరకు రాష్ట్రంలో 63 వేల కోట్లకు పైగా పింఛన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే తల్లికి వందనం పథకం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ప్రభుత్వం నగదు అకౌంట్‌లో జమ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 67.27 లక్షల మంది విద్యార్థులకు కోట్లాది రూపాయలు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా మత్స్యకారులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున 1.25 లక్షల మందికి 250 కోట్లు అందించినట్లు తెలిపారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చామన్నారు. ఎండోమెంట్ 6ఏకి సంబంధించి 44 దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులకు వేతనం 25 వేలకు పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. ఈ క్రమంలో కోటలో కోట్లాది రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్లు, తారు రోడ్లు, మంచినీటి బోర్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేశామన్న సంతృప్తి ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో కోటలో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రానున్న మూడేళ్లలో కోటలో శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, అండర్ డ్రైనేజి సిస్టం వంటి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్, షంషుద్దిన్, నౌషాద్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఆప్కో టిప్పర్లతో రోడ్లు ధ్వంసం



**కోట, మే 16 ప్రభాతవార్త** కోట మండలంలోని ఊనుగుంటపాలెం, చిట్టేడు, మద్దాలి గ్రామాల్లో రాత్రింబవళ్లు ఆప్కో టిప్పర్లు గ్రావెల్‌ను తరలిస్తుండటంతో ఆయా ప్రాంతాల్లోని రోడ్లు ధ్వంసమయ్యాయి. ఆ రోడ్డుపై ఇతర వాహనదారులు వెళ్లేందుకు హడలిపోతున్నారు. ఓవర్‌లోడుతో మట్టిని తరలిస్తున్నా పోలీసులు గాని, మైనింగ్ శాఖ అధికారులు గాని పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ రోడ్లు దుమ్ముతో నిండిపోతున్నాయి. సమీప గ్రామాల్లోని ఇళ్లన్నీ ఎర్రమట్టితో నిండిపోతు న్నాయి. అటు ఊనుగుంటపాలెం, ఇటు మైక్రోటవర్ కాలనీ, కొత్తపాలెం తదితర గ్రామాల్లోని ఇళ్లలో దుమ్ము చేరుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆప్కో టిప్పర్ల దూకుడుకు ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఊనుగుంటపాలెం గ్రామస్తులు టిప్పర్లను నడవనివ్వకుండా అడ్డుకున్నారు. ఈ టిప్పర్లు భారీ లోడుతో వెళుతుండటంతో రోడ్లన్నీ గుంటలుమిట్టలుగా తయారయ్యాయి. ఈ ఎర్రమట్టి దుమ్ముతో ప్రజలకు ఊపిరితిత్తుల్లో శ్వాస సంబంధిత వ్యాధులు సోకుతోన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అతివేగం, ఓవర్‌లోడుతో వెళుతున్నా ఆప్కో టిప్పర్లపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కోటలో మడుగు కబ్జా

### - పట్టించుకోని అధికార యంత్రాంగం

**కోట, మే 16 ప్రభాతవార్త** కోటలో సుమారు 6 ఎకరాల విస్తీర్ణం కలిగిన నీరు ప్రవహించే మడుగును ఓ భూస్వామి కబ్జా చేసి పొలంగా మార్చుకుని సాగు చేసుకుంటున్నాడు. అయితే అధికార యంత్రాంగం చూస్తూ ప్రేక్షక పాత్ర పోషిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. కోటలోని దళితవాడకు సమీపంలో ఈ మడుగును ఓ భూస్వామి ఆక్రమించుకుని ఉన్నాడు. ఈ మడుగులో చల్లా కాలువ నీటి వరద ప్రవాహమైతే కోట, జరుగుమల్లి, కొత్తపాలెం గ్రామాల రైతులు పంటలను సాగు చేసుకునేవారు. అయితే మడుగు కబ్జాకు గురికావడంతో మడుగులోకి తగినంత నీటి ప్రవాహం చేరడం లేదు. దీంతో పరిసర గ్రామాల రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారు. ఇకనైనా నీటిపారుదల శాఖ అధికారులు జోక్యం చేసుకుని ఆక్రమణలకు గురైన మడుగును కాపాడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## దేశ ప్రయోజనాలే లక్ష్యంగా మహానాడు వర్చువల్ విధానం : బీద



**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-వైద్యం** అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వర్చువల్ పద్ధతుల్లో మహానాడు నిర్వహించాలని నిర్ణయించిన చంద్రబాబు, లోకేష్‌లు. పార్టీ ప్రయోజనాల కంటే దేశ ప్రయో జనాలే ముఖ్యం అని భావించి చంద్రబాబు ప్రజలకు ఇబ్బంది లేకుండా వర్చువల్ పద్ధ తిలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించి నెల్లూరులో మహానాడును రద్దు చేశారు. నెల్లూరులో మహానాడు నిర్వహించాలని తెలుగుదేశంపార్టీ నిర్ణయించిన మరుక్షణం నుంచే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన జిల్లా మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, పార్టీ నాయకులకు శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్ర ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మే 27,28,29వ తేదీల్లో మహానాడు నిర్వహించుకోవడం తెలుగుదేశంపార్టీలో ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది మహానాడును నెల్లూరు జిల్లాలో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుంది. మొట్టమొదటి సారిగా మహానాడును నిర్వహించే అవకాశంను మన జిల్లాకు ఇచ్చినందుకు జిల్లాలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా మహానాడును ఘనంగా నిర్వహించడానికి ముందుకొచ్చారు. మహానాడును నెల్లూరులో నిర్వహించాలని నిర్ణయించిన మరుక్షణం నుంచే దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎంఎండీ ఫరూక్ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాలోని తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు అందరూ జిల్లాలోని పలు ప్రాంతాలను పరిశీలించి అందరి అభిప్రాయాల మేరకు కొడవలూరు మండలంలోని కిసాన్ సెజ్ ప్రాంగణంలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే అందరి సహకారంతో ప్రాంగణాన్ని తయారు చేయడంతో పాటు మహానాడు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేపట్టారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ప్రజా శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని వర్చువల్ పద్ధతుల్లో మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యం అని భావించిన నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ప్రజలకు ఇబ్బంది లేకుండా వర్చువల్ పద్ధతిలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించి నెల్లూరు లో మహానాడును రద్దు చేశారు. ఈ నిర్ణయం మాకు జిల్లాలోని తెలుగుదేశంపార్టీ శ్రేణులకు కొంత బాధ కలిగించినా, దేశ ప్రయోజనాల దృష్ట్యా పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. మహానాడును నెల్లూరులో నిర్వహించాలని నిర్ణయించిన మరుక్షణం నుంచే దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎంఎండీ ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లాలోని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ సమిష్టిగా పని చేశారు వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మహానాడు ను ఇప్పటి వరకు ఎక్కడా జరగని విధంగా నెల్లూరులో నిర్వహించాలని తపన పడి, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్ర పేర్కొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన డీఆర్వో



**నెల్లూరు అగ్రికల్చర్, మే 16, ప్రభాతవార్త** నెల్లూరులోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను డీఆర్వో ఎన్.విజయ్ కుమార్ శనివారం పరిశీలించారు. గోడౌన్ల వద్ద ఇరుతుల ఎవరు సంచరించకుండా పటిష్ఠ బద్రత కల్పించాలని సిబ్బందికిసూచించాలని కోరారు. అనంతరం నెల్లూరు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షఫీ మాలిక్, ఆర్డీవో కార్యాలయ ఏవో నిర్మలానంద బాబా, ఈడీటీ జమీర్ భాష తదితరులతో పలు విషయాలపై చర్చించారు.

## ఎన్‌బికేఆర్ అధ్యాపకురాలికి అంతర్జాతీయ పురస్కారం



**కోట,మే 16 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డా.సరోజదేవికి అంతర్జాతీయ పురస్కారం అందుకోంది. ఆమేరకు శనివారం కళాశాలలో కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సరోజదేవిని అభినందించారు. మే 11 న ఒడిశాలో ప్రసిద్ది కవి రమాకాంత్‌దాస్‌కు బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన తెలుగు రచయిత్రి శైలాజ మిత్రకు ప్రతిష్టాత్మ ఫెలో షిప్‌ను అందించారు. కవి సమ్మేళనంలో తమ కవితలు అంతర్జాలం ద్వార వినిపించారు. ఆమేరకు ఆమె పురస్కాషనల్ ఆకాడమీ ఆఫ్ ఎథిక్స్‌గా ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 50మంది మేధావులకు ఫెలోషిప్ అందచేసింది.వందలాదిమందికి రోల్ ఆఫ్‌ఆనర్‌గా ఏన్నో పురస్కారాలను అందజేసింది.

## బుచ్చిలో గుడ్డ సంచులు పంచి ప్రజలకు అవగాహన కల్పించిన చైర్‌పర్సన్,కమిషనర్, కౌన్సిలర్లు



**బుచ్చి మే 16 ప్రభాతవార్త** ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేద్దాం -పర్యావరణాన్ని రక్షించుకుందాం అంటు నినదిస్తు బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కమిషనర్ చిన్నబాబు, టిడిపి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మెప్మా నేతృత్వంలో గుడ్డ సంచులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది స్వంతంగా తయారు చేసిన గుడ్డ సంచుల్ని ప్రజలందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు ప్రజలందరు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ఆమె కోరారు. ప్రధానం మహిళలు మార్కెట్‌కి వెళ్ళే సమయంలో గుడ్డ సంచులు వంటి తీసుకొని ప్లాస్టిక్ కవర్లు నిరాకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అనంతరం కమిషనర్ చిన్నబాబు మాట్లాడుతు దుకాణదారులు కవర్లు వాడకుండా వారి వంతు కృషి చేయాలని దుకాణాల కు వచ్చిన ప్రజలు కవర్లు అడిగితే లేవని చెప్పి ఇంటి వద్ద నుండి సంచులు తెచ్చుకునే విధంగా చేయాలని అన్నారు. అనంతరం టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు కవర్లు నిషేదించడం ఒక్కసారి జరిగే పనికాదని, అంచెల వారిగా జరగాలని ఆయన సూచించారు.ప్రజలలో,వ్యాపారస్తులలో కొంత కాలం అవగాహన కల్పిస్తే బాగుంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు బెల్లం మల్లారెడ్డి, రాచూరి సత్యం, రహమత్‌బాషా, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, ఏఇ పూజిత, వెంకటేష్, మెప్మా సిఓ నర్మద, మున్సిపల్ సిబ్బంది స్దానిక టిడిపి నాయకులు వింజం రామానాయుడు,ఇప్పగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-వైద్యం :** ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తాలీం ఏ హునర్ టాలెంట్ టెస్ట్ నేపథ్యంలో నెల్లూరు నగరంలోని పిఎన్ఎం స్కూల్ లో ఏర్పాట్లను ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు టాలెంట్ టెస్ట్ జరగనుందని తెలిపారు. నెల్లూరులో విఆర్‌సి హై స్కూల్, పిఎన్ఎం గర్ల్స్ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించామని పరీక్షను చాలా పకడ్బందీగా నిర్వహించనున్నారని చేపట్టవలసిన విధి విధానాలు అన్ని అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హాల్ టికెట్ మనకు కాగితంలా కనపడుతుందని వారికి మాత్రం వారి భవిష్యత్తుకు ఒక వీసా లా కనపడుతుందని అన్నారు. విద్యకు పేదరిక మట్టు కాకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకె ళుతున్నామని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా ఎదుగుతారని వివరించారు. విద్యా ర్థులు ఎవరూ భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఎగ్జామ్ రాయాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అరుణమ్మని కలిసిన ఇంచార్జ్ డిప్యూటీ సీఈవో విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం నూతనంగా డిప్యూటీ సీఈవో ఇన్చార్జ్ బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ శనివారం జిల్లా పరిషత్ చైర్ జిల్లా పరిషత్ చైర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## అబ్దుల్ అజీజ్‌ని కలిసిన మైనార్టీ యువత



**కలువాయి మే 16 ప్రభాతవార్త** వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను శనివారం ఆయన కార్యాలయంలో కలువాయి మైనార్టీ యువత మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.కలువాయి ప్రాంతంలోని మసీదు అభివృద్ధికి ,వక్ఫ్ బోర్డు భూములు, ఇతర ఆస్తుల పరిరక్షణ ఆక్రమణల నివారణ వంటి కీలక అంశాలపై ఆయనతో మాట్లాడారు.వక్ఫ్ భూములను కాపాడుతు వాటిని సమాజ ప్రయోజనాలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లిం యువత చదువు ఉన్నత విద్య ఉపాధి అవకాశాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరంపై కూడా ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.వక్ఫ్ భూముల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహారించాలని అబ్దుల్ అజీజ్ ఈసందర్భంగా యువతకు సూచించారు.కలువాయి మసీద్ కమిటి సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించిన అరుణమ్మ

### విజయదీపిక - స్టడీ మెటీరియల్ విద్యార్థుల ఫలితాలకు చాలా ఉపయోగకరం - జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కలెక్టరేట్, మే 16, ప్రభాతవార్త :** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ సంవత్సరము పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ ఆధ్వర్యంలో, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానించుకోవడం చాలా ఆనందకరమని అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్మానించడం ఎంతో ఆనందంగా వుందని అరుణమ్మ తెలిపారు. ముందుగా, కష్టపడి చదవి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు. మీ విజయం, కృషికి, పట్టుదలకు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనమని మీరు సాధించిన ఈ ఫలితాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని, అలాగే, 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలని విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషి ప్రశంసనీయమని, ఒక పాఠశాల విజయం అనేది కేవలం ఫలితాలలో కాదు, విద్యార్థు లలో విలువలు, క్రమశిక్షణ మరియు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిచండంలో కూడా ఉంటుందన్నరు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు నిలయాలుగా మారుతున్నాయని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేశ స్థాయిలో పోటీ పడగలరని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని, అందుకు కారణమైన ప్రతి ఉపాధ్యాయునికి నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు, తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారుల కృషిని అభినందిస్తున్నానని, గతంలో కంటే ఈ సంవత్సరాలు ఉత్తీర్ణత 87.37 శాతం సాధించటం చాలా సంతోషం అన్నారు. 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించిన 11 మంది విద్యార్దినీ విద్యార్థులకు నా శుభాశీసులు అందించారు. అలాగే, 22 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలు 100 శాతము ఉత్తీర్ణత సాధించడం కూడా సంతోషకరం అని వచ్చే ఏడాది ఫలితాలలో జిల్లాలోని 75 శాతం పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అశిస్తున్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల కొరకు అందించిన "విజయదీపిక - స్టడీ మెటీరియల్" చాలా ఉపయోగపడినదని తెలియజేయుటకు సంతోషంగా వుందన్నారు. ఇందుకు ప్రత్యేకంగా జిల్లా ప్రజా పరిషత్ సిఇఓకి, అప్పటి డిప్యూటీ సిఇఓకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్, ఇందుకూరుపేట జెడ్పిటిసి సభ్యులు జయలక్ష్మమ్మ, కోవూరు జెడ్పిటిసి సభ్యులు కవరగి శ్రీలత, కోట జెడ్పిటిసి సభ్యులు కోటయ్య, జిల్లా ప్రజా పరిషత్ సిఇఓ, డిప్యూటి సిఇఓ, జిల్లా విద్యాశాఖాధికారి, నెల్లూరు వారు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సమయానికి బస్సులు నడపాలని ఆత్మకూరు డీఎంకు బీజేపీ వినతి

### - ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన



**చేజర్ల, మే16, ప్రభాతవార్త** నెల్లూరు డిపో నుండి ఆత్మకూరు డిపోకు బస్సులు బదిలీ చేసిన తర్వాత చేజర్ల నుంచి నెల్లూరుకు సమయానికి బస్సులు లేక ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆత్మకూరు డిపో మేనేజర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా సాయంత్రం 5.30గంటల తర్వాత నెల్లూరుకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రి 7గంటలకు ఒక బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చేజర్ల- నెల్లూరు మధ్య నడుస్తున్న కట్ సింగిల్ ఎల్ఎస్ఎస్ బస్సును కొనసాగించాలని కోరారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆర్టీసీ రీజనల్ మేనేజర్, చైర్మన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఆత్మకూరు డిపో మేనేజర్ ప్రస్తుతం బస్సుల కొరత ఉన్నప్పటికి త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కిష్టయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు కుంకు బాలయ్య, నాయుడు బీజేవైఎం నాయకులు శివారెడ్డి, మండల నాయకులు భద్రయ్య, కాలేషా, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో అధునాతన క్యాన్సర్, ఎముకల నిర్ధారణలో మరో ముందడుగు

### - పెయిన్‌లెస్ ఆన్‌కంట్రోల్ పవర్డ్ బోన్ బయాప్సీ సేవల్లో రాష్ట్రంలో అగ్రగామిగా



### మెడికవర్ హాస్పిటల్స్

**నెల్లూరు, మే 16, ప్రభాతవార్త-వైద్యం** అధునాతన ఇంటర్వెన్షనల్ రేడియాలజీ రంగంలో మరో కీలక మైలురాయిని సాధిస్తూ, మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఆన్‌కంట్రోల్ పవర్డ్ బోన్ బయోప్సి విధానాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రముఖ కేంద్రంగా గుర్తింపు పొందుతోంది. ముఖ్యంగా క్లిష్టమైన, లోతైన ఎముక ప్రాంతాల నుంచి కూడా అత్యంత ఖచ్చితత్వంతో దాదాపు నొప్పిలేని విధంగా, డేకేర్ పద్ధతిలో ఈ బయాప్సీలు నిర్వహించడం విశేషం.ఈ అత్యాధునిక పక్రియలను ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నెరెళ్ల కృష్ణ తేజ స్వ యంగా నాయకత్వం వహిస్తూ నిర్వహిస్తున్నారు. అధునాతన ఆన్‌కంట్రోల్ పవర్డ్ టెక్నాలజీ, ఇమేజ్ గైడెడ్ నైపుణ్యంతో డాక్టర్ కృష్ణ తేజ అధికసంఖ్యలో బోన్ బయాప్సీలు విజయవంతంగా నిర్వహిస్తూ రోగులకు వేగవంతమైన, ఖచ్చితమైన నిర్ధారణను తక్కువ అసౌకర్యంతో అందిస్తున్నారు. ఓ పెయిన్ ఎక్స్‌ఫెరైన్స్‌తో బోన్ బయాప్సీలకు కొత్త దశ. సాంప్రదాయ బోన్ బయాప్సీ విధానాలతో పోలిస్తే తీవ్రమైన నొప్పి, ఎక్కువ సమయం, ఆసుపత్రిలో చేరిక వంటి ఇబ్బందులు లేకుండా మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరులో అందు బాటులో ఉన్న ఆన్‌కంట్రోల్ పవర్డ్ టెక్నాలజీ ద్వారా రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయి.

**ముఖ్యప్రయోజనాలుః** దాదాపు నొప్పిలేని బయాప్సి అనుభవం, అధునాతన పవర్డ్ ప్రెసిషన్ టెక్నాలజీ, అత్యంత ఖచ్చితమైన టిష్యూ నిర్ధారణ, డేకేర్ విధానంలో త్వరిత డిశ్చార్జ్, తక్కువ కట్, తక్కువ రక్తస్రావం, వేగవంతమైన కోలుకోవడం, పిల్లలు, పెద్దలు, వృద్దులకు సురక్షిత విధానం, లోతైన, క్లిష్టప్రాంతాలను సురక్షితంగా చేరుకునే సామర్థ్యం, తక్కువ సమస్యలకు, అధిక రోగి సౌకర్యం, క్లిష్ట ప్రాంతాల నుంచి కూడా అత్యంత ఖచ్చితమైన బయాప్సీలు, మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరులో కింది క్లిష్ట ప్రాంతాల నుంచి కూడా అత్యంత భద్రతతో బోన్ బయాప్సీలు నిర్వహిస్తున్నారు. వెన్నెముక, వెర్టిబ్రల్ లెషన్స్ పెల్విక్ బోన్స్, సాక్రల్‌లెషన్స్, లోతైన మస్క్యులో లిటర్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ బోన్ లెషన్స్, చేరుకోవడం కష్టమైన ఎముక అసాధారణతలు ఈ సందర్భంగా డాక్టర్ నెరెళ్ల కృష్ణ తే మాట్లాడుతూ ప్రతి రోగికి బోన్ బయాప్సీ పక్రియను అత్యంత సౌకర్యవంతంగా ఖచ్చితంగా భయం లేకుండా అందించడమే మా లక్ష్యం. ఆన్ కంట్రోల్ పవర్డ్ సిస్టమ్స్, ఇమేజ్ గైడెడ్ నైపుణ్యంతో అత్యంత క్లిష్టమైన ప్రాంతాల నుంచి కూడా తక్కువ నొప్పితో , అధిక భద్రతతో బయాప్సీలు చేయలుగుతున్నాం అనితెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో అడ్వాన్స్‌డ్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీకి మెడికవర్ నెల్లూరు కొత్త దిశ ఈ ఆధునిక సాంకేతికతతో మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్‌లో మినిమల్లీ ఇన్వేసివ్ ఇమేజ్ గైడెడ్ డయాగ్నోస్టిక్స్, థెరపీలలో ప్రముఖ కేంద్రంగా ఎదుగుతోంది. మెట్రో నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక వైద్య సేవలను ప్రాంతీయ రోగులకు అందుబాటులోకి తీసుకువస్తోంది.

**ఇంటర్వెన్షనల్ రేడియాలజి విభాగం ప్రస్తుతంః** ఆంకాలజీ ఇంటర్వెన్షన్స్ వాస్క్యులర్ ప్రొసీజర్స్, పెయిన్ మేనేజ్‌మెంట్ ఇంటర్వెన్షన్స్ అడ్వాన్స్‌డ్ బయాప్సీలు మినిమల్లీ ఇన్వేసివ్ థెరఫీలు వంటి సేవలను విస్తృతంగా అందిస్తూ ముందంజలో నిలుస్తోంది.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వాడడం వలన భవిష్యత్తులో పర్యా వరణ, ఆరోగ్య సమస్యలు మ రింత తలెత్తే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సహక రించాలని ఎంపీడీవో శ్రీధర్‌రెడ్డిఅన్నారు.మండలం పడుగు పాడు, ఇనమడుగు పంచాయ తీల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నా మన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి పూర్తిగా అరికట్టడమే లక్ష్యమన్నారు. అనం తరం ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రమాణాలు చేశారు. పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి సలీమ్, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వైభవంగా లక్ష దీపోత్సవం



**కోవూరు, మే16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవ స్థానంలో శనివారం జేష్ఠ్యమాసం శనిదేవుని జయంతి పర్వదినం సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అబిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హో మ కార్యక్రమాలను నిర్వహించి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని వైభ వంగా చేపట్టారు. పల్లకి సేవకార్యక్ర మాన్ని కన్నులపండువగా నిర్వ హించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృ ష్ణారెడ్డి దంపతులు, మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దం పతులు, భక్తులుఉన్నారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా విదేశాల్లో ఉంటున్న పెంచలయ్య, కుటుంబసభ్యులు వ్యవహ రించారు.



## ఘనంగా టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన తట్టపర్తి రమేష్



**కావలి, మే 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్యవైశ్య, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ జన్మదిన వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్యక్షులు, మహాసభ ఆడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తట్టపర్తి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ ఆయురారోగ్యాలతో మరె ఎంతో మందికి సేవ చేయాలని స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని 500మంది పేదల మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. దక్షిణం పేట శ్రీ కోదండ రామస్వామి ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ, అన్న క్యాంటిన్‌లో అన్నదానం నిర్వహించారు. అనంతరం టిజి.వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆర్యవైశ్య సంఘం నేతలు అమర వేదగిరి సుబ్బరాయుడుగుప్త, రాజావెంకట రమణయ్య, ప్రొఫెసర్ వివిసునీల్,ఓరు గంటి రామక్రిష్ణ, ఓరుగంటి సురేష్, గాదంశెట్టి మదుసూదన్‌రావు,ఆర్య వైశ్య ప్రముఖులు, కావలి మండల ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

